# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ మంగళవారం, 14 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 162 పేజీలు 08 వెల : 6/-




## హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచ వేదికపై చాటాలి

- మరిన్ని పెట్టుబడులు తెద్దాం.. దావోస్ పర్యటన లక్ష్యం అదే..
- తెలంగాణను స్వర్గధామం చేయాలి
- గతేడాది ఒప్పందాలు, కార్యకలాపాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- పాల్గొన్న ఐటీ శాఖమంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమలశాఖ ఉన్నతాధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పెట్టుబడులకు కేరాఫ్ తెలంగాణ అని మరోసారి దావోస్ వరల్ట్ ఎకనామిక్స్ ఫోరమ్‌లో రుజువు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పరిశ్రమల శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. 'గతేడాది ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీలు రాష్ట్రంలో కార్యకలాపాలను ప్రారంభించాయి. అవి ఏయే దశలో ఉన్నాయి' అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. "గతేడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 14 ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చాయి.18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి" అని అధికారులు సీఎంకు వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగం పుంజుకున్నాయనీ, ఏడు ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉన్నాయని తెలిపారు. కంపెనీల వారీగా పురోగతిని మంత్రి శ్రీధర్ బాబు తో సీఎం చర్చించారు.

మిగతా 7లో..

## త్రివేణి సంగమం
# భక్తజన సంద్రం
### ప్రయాగ్‌రాజ్‌లో మొదలైన మహా కుంభమేళా

- తొలిరోజు కోటిన్నర మంది భక్తుల పుణ్య స్నానాలు



న్యూఢిల్లీ : పొగమంచు దట్టంగా కమ్ముకుని ఉన్నది, చలి దుర్భరంగా ఉన్నది, నీళ్లు గడ్డ కట్టేలా ఉన్నాయి. ప్రపంచంలో అతిపెద్ద జనసందోహంతో కూడిన మహా కుంభమేళా సోమవారం మొదలైంది. మోక్షం కోసం, తమ పాపాలు పరిహారం అవుతాయన్న విశ్వాసంతోను లక్షలాది మంది ప్రజలు త్రివేణి సంగమంలో స్నానాలు ఆచరించారు. ఆధ్యాత్మికత, విశ్వాసం, సంస్కృతి, మతం, సంప్రదాయం, ఆధునిక సాంకేతికత ప్రయాగ్‌రాజ్‌లో గంగ, యమున, సరస్వతి నదుల సంగమంలో కలగలసిపోయాయి. 12 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఉత్సవంలో 45 రోజుల్లో 40 కోట్ల మందికి పైగా ప్రజలు పాల్గొంటారని ఆశిస్తున్నారు. ఈ ఉత్సవం కోసం ఖగోళ సంబంధిత ప్రస్తారణలు, కలయికలు 144 సంవత్సరాల తరువాత చోటు చేసుకుంటున్నందున ఇది విశ్వాసులకు మరింత శుభప్రదం అవుతుందని సాధువులు చెబుతున్నారు. పుష్య పౌర్ణమి సందర్భంగా శంఖారావాలు, భజనల నడుమ ఈ సుప్రసిద్ధ మేళా ప్రారంభం కాగా,సువిశాలమైన సంగమ్ ప్రాంతంలో ఉత్సుకత కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. భక్తులు ఎక్కువగా బృందాలుగా 'జై గంగా మయ్యా' అని ఉచ్చరిస్తూ నీళ్ల దిశగా నడిచారు. 'ఉదయం 9.30 గంటల వరకు రమారమి 60 లక్షల మంది యాత్రికులు పుణ్య స్నానాలు ఆచరించారు' అని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది. 'భారతీయ విలువలను, సంస్కృతిని అనుసరించే కోట్లాది మంది ప్రజలకు అత్యంత ప్రత్యేక దినం! విశ్వాసం, అంకితభావం, సంస్కృతి పవిత్ర సంగమంగా అసంఖ్యాక ప్రజలను సంఘటితం చేస్తూ ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా 2025 మొదలవుతోంది. భారత నిరంతర ఆధ్యాత్మిక వారసత్వ సంపదకు, విశ్వాసం, సామరస్యానికి ప్రతీక మహా కుంభమేళా' అని ప్రధాని నరేంద్ర మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. హిమాలయాల్లోని తమ ఆవాసాల నుంచి నుదుటిపై వీబూదితో సాధువులు, దేశం అంతటి నుంచి మతావలంబీకులు, కేవలం ఆసక్తిపరులు అందరూ ఈ 45 రోజుల మహా కుంభమేళాకు వస్తున్నారు. వివిధ మతాలకు చెందిన 13 అఖాడాల సాధువులు కూడా మహా కుంభమేళాలో

మిగతా 7లో..


## శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోజిలాషులకు "టైమ్స్ ఆఫ్ వార్త" సంక్రాంతి శుభాకాంక్షలు


→ సెలవు ←

సంక్రాంతి సందర్భంగా 'టైమ్స్ ఆఫ్ వార్త' కార్యాలయానికి మంగళవారం సెలవు. బుధవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం గురువారం

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

## పరిణామాలు వేరే విధంగా ఉంటాయి?

- మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్

# కొత్త రేషన్‌కార్డుల మార్గదర్శకాలు


- గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక లబ్ధిదారుల
- వివరాలతో ఫ్లెక్సీలు సంక్షేమ పథకాల అమల్లో
- ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం..
- రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- సమీక్షా సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు(ఆహార భద్రత కార్డులు) మంజూరుపై ప్రభుత్వం మార్గదర్శకాలను జారీచేసింది. దీంతో ఇప్పటి వరకు తెల్ల రేషన్ కార్డులు లేనివారికి అవకాశం కలుగుతుంది. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన సిఫార్సులకు లోబడి కొత్త ఆహార భద్రత(రేషన్) కార్డుల జారీకి సంబంధించి అర్హత ప్రమాణాలు, విధానాలు పరిగణలోకి తీసుకోనున్నారు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వే ఆధారంగా ఇప్పటి వరకు రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాలను ఆయా జిల్లా కలెక్టర్లు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కమిషనర్‌కు పరిశీలన కోసం పంపిస్తారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, మున్సిపాలిటీల పరిధిలో కమిషనర్లు ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారు. ముసాయిదాజాబితాను గ్రామ సభ వార్డులో ప్రదర్శించి చర్చిస్తారు. గ్రామసభ ఆమోదం తదుపరి లబ్ధిదారుల లాగిన్‌లో నమోదుచేసి జిల్లా కలెక్టర్, హైదరాబాద్‌లో అయితే జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపిస్తారు. వారి పరిశీలన తదుపరి ఫైనల్ జాబితాను రూపొందిస్తారు.

మిగతా 7లో..



# ఎంఎల్ఎ కౌశిక్‌రెడ్డి అరెస్టు

- హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్న కరీంనగర్ పోలీసులు
- కలెక్టరేట్‌లో ఎంఎల్ఎ సంజయ్‌తో దురుసు ప్రవర్తనపై మూడు కేసులు
- అరెస్టు దుర్మార్గమైన చర్య ప్రశ్నిస్తే అణిచివేతలా? : కెటిఆర్
- బేషరతుగా విడుదల చేయాలని బిఆర్ఎస్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హుజురాబాద్ ఎంఎల్ఎ పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఉన్న ఓ టీవీ చానెల్ డిబేట్ ప్రోగ్రాంలో పాల్గొని బయటకు వచ్చినప్పుడు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్షా సమావేశంలో జరిగిన ఘటనపై ఆయనపై మూడు కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశం, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పీఏ కత్తురోజు వినోద్ అలియాస్ గిరి ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా శాసనసభ స్పీకర్ ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ వన్ టౌన్ కు చేరుకున్న డాక్టర్ సంజయ్ కుమార్ పోలీసులకు వాంగ్మూలం కూడా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన కౌశిక్ రెడ్డి తీరుపై ఘాటుగా స్పందించారు. అయితే ఎవరూ ఊహించని విధంగా కరీంనగర్ పోలీసులు కౌశిక్ రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేకంగా హైదరాబాద్ వెల్లింది. రాత్రి ఆయనను అదుపులోకి తీసుకుని కరీంనగర్ కు తరలిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ రోజు రాత్రి కానీ రేపు ఉదయం కోర్టులో హాజరు పర్చనున్నట్టుగా తెలుస్తోంది.

# సంక్రాంతి..సాంప్రదాయాల గొప్ప వేడుక

- ప్రధాన మంత్రి నరేంద్రమోడీ
- కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు
- ప్రధానితోపాటు స్పీకర్ ఓం బిర్లా, చిరంజీవి, క్రీడా, రాజకీయ ప్రముఖుల హాజరు

న్యూఢిల్లీ : భారతదేశ సంస్కృతిలో వ్యవసాయం, సాంప్రదాయాలతో లోతుగా పెనవేసుకున్న గొప్ప పండుగ సంక్రాంతి అనీ, పండుగలు సమృద్ధి, కృతజ్ఞత, పునరుద్ధరణ వేడుకలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చెప్పారు. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలోని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివాసంలో సంక్రాంతి సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా సోమవారం కిషన్ రెడ్డి అధికారిక నివాసంలో భోగి వేడులను నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరు కాగా%ా% లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అనురాగ్ ఠాకూర్, భూపతి రాజు శ్రీనివాస్ రాజు, బండి సంజరు, తెలంగాణ



ఎంపీలు డీకే.అరుణ, అరవింద్, ఈటల రాజేందర్, క్రీడాకారిణి పీవీ.సింధు, ఏఐజీ ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ముఖ్యనేతలు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
14-01-2025



## కన్నుల పండుగ గోదాదేవి కల్యాణోత్సవం...



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు అయినాసోమవారం , కామారెడ్డి జిల్లా లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న బీర్కూర్, తిమ్మాపూర్శివారులోని తెలంగాణ తిరుమలదేవస్థానంలో నేత్రపర్వంగాగోదాదేవికల్యాణోత్సవం జరిగింది. వేద పండితులు నందకిషోర్, అభిషేక్ ఆధ్వర్యంలో ఈ గోదాదేవి కళ్యాణం శ్రీ వారితో జరిపించారు. గోదాదేవికి శ్రీవారి ని ఒకటిగా చేశారు. అనంతరం మాడవీధుల్లో ఊరేగారు. నవ దంపతులను చూడడానికి 100 కళ్ళుసరిపోవువిధంగాగోదాదేవి ,మహావిష్ణు దర్శన భాగ్యం కల్పించారు. గోవిందా... గోవిందా అనే నామస్మరణ మధ్య శ్రీవారి గిరిలు మారి మోగి పోయాయి. బాన్స్వాడ నియోజకవర్గం నుంచి కాకుండా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తెలంగాణ తిరుమల దేవస్థానం కు చేరుకొని గోదాదేవి కళ్యాణం తిలకించారు. ఆలయ ధర్మకర్తలు పోచారం శ్రీనివాస్రెడ్డిదంపతులు, శంభు రెడ్డి దంపతులు ఈ కళ్యాణోత్సవంలోపాలుపంచుకున్నారు. వారి ఆధ్వర్యంలో ఈ కళ్యాణం చూడ ముచ్చటగా కొనసాగింది. రెండు గంటల పాటు సాగిన ఈ గోదాదేవి కళ్యాణం భక్తులను ఎంతో ముగ్దులను చేశాయి. శ్రీవారి గోదాదేవి కల్యాణానికి మూడు కోట్లదేవతలు ఆశీర్వదించు చుండగాగోదాదేవి.శ్రీవారుఒకటయ్యారు.

# గల్ఫ్ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధితుడికి 55 లక్షల పరిహారం అందజేత

**- లీగల్ సర్వీసెస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపిన రాజా కుటుంబ సభ్యులు**

**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాదు**



గల్ఫ్ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధితుడికి 55 లక్షల పరిహారం యాబ్ లీగల్ సర్వీసెస్ సీఈవో సలాం పాపినిస్సేరి అందజేశారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం జ్యాగిర్యాల గ్రామానికి చెందిన గద్దల రాజా 2022 డిసెంబర్ 27 న షార్జా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇండస్ట్రియల్ ఏరియాలోని అనధికార స్థలంలో రోడ్డు దాటుతుండగా పాకిస్తాన్ కు చెందిన వాహనదారుడు ఢీ కొట్టాడు. ప్రమాదం జరిగిన వెంటనే గద్దల రాజా ను షార్జా ఆల్ ఖాసిమియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఆయన మృతి చెందాడు. మరణించిన గద్దల రాజా పై రహదారి దాటినందుకు అభియోగం మోపడం ద్వారా కేసును ముగించారు. ఆ సమయంలోనే గద్దల రాజా అతని బంధువైన రాజారాం, గద్దల రాజన్న వారసులు యాబ్ లీగల్ సర్వీసెస్ సీఈవో సలాం పాపినిస్సేరి కేసును అప్పగించారు. రోడ్డు దాటుతున్న పాద చారులను పట్టించుకోకుండా వాహనం నడిపిన పాకిస్తానీ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యాబ్ లీగల్ సర్వీసెస్ న్యాయవాదులు కోర్టులో కేసు నమోదు చేశారు. దీంతో షార్జ కోర్టు లో తిరిగి కేసు నమోదు చేయడం వల్ల యాబ్ లీగల్ సర్వీసెస్ న్యాయవాదులు చేసిన కృషి ఫలితంగా రాజా కుటుంబానికి నష్టపరిహారం అందజేశారు. ఈ సందర్భంగా యాబ్ లీగల్ సర్వీసెస్ సీఈవో సలాం పాపినిస్సేరి సోమవారం నిజామాబాద్ జిల్లా లోని జ్యాగిర్యాల్ విచ్చేసి మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి గత 15 సంవత్సరాలుగా యాబ్ లీగల్ సర్వీసెస్ బాధిత కుటుంబాలకు అండగా నిలు స్తుందన్నారు. న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నామని, సగటు భారతీయుడికి సౌదీ, అరబ్, ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వారు యబ్ లీగల్ సర్వీసెస్ కు ఆశ్రయించిన మరో క్షణం నుంచి న్యాయం జరిగే విధంగా పనిచేస్తామన్నారు.

# త్రాగునీటి కోసం నిరసన వ్యక్తం చేస్తే..దళితులపై కేసులుపెడతారా?

**పోలీసుల తీరును నిరసిస్తూ కోటగిరిలో దళితుల ధర్నా...**

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ఒక చిన్న సమస్యను పరిష్కరించడానికి ఒక ఎంపీడీవో అధికారి హోదాలో పని అయిపోతుంది. కానీ ఆ అధికారి ఆ దళితుల పట్ల వివక్ష చూపుతూ ,నాలుగు నెలలుగా నీటిని అందించలేక పోతున్నారు. పండుగలు వచ్చిన, శుభకార్యం జరిగిన, అశుభ కార్యాలు జరిగిన నీటి కోసం తంటాలు పడాల్సిందే బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం టాక్లి దళితవాడ. ఈ ళితవాడలో నాలుగు నెలలుగా మంచినీటి సౌకర్యం లేక అధికారుల చుట్టూ, పాలకుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకపోవడంతో, తాగునీటి పైపులను కొన్నిచోట పగలగొట్టారు కొంతమంది దళిత యువకులు.చిన్నపైపు పగలగొడితే ,దానిని ఆ గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు ,దళితులపై కోటగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మంచినీటి పైపులను ధ్వంసం చేశారని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సోమవారం కోటగిరి పోలీసులు టాక్లి దళిత వాడకు చెందిన మహిళలను, యువకులను పోలీస్ స్టేషన్కు పిలిపించారు. ఎస్సై పోలీస్స్టేషన్లో లేకపోవడంతో తాము నీటి కోసం తల్లాడుతుంటే ఒకవైపు గ్రామ పెద్దలు, మరొకవైపు అధికారులు, పోలీసులు పట్టించుకోకుండా, నీళ్లు రావడంలేదని బాధతో ఒక పైపు ధ్వంసం చేస్తే, అది పెద్ద నేరంగా భావించి గ్రామ పెద్దలు, అధికారులతో కుమ్మక్కై దళిత బిడ్డలపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అంటూ దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. అధికారుల తీరు, గ్రామ పెద్దల పెత్తనం



నిరసిస్తూ సోమవారం టాక్లి గ్రామానికి చెందిన దళితులు పెద్ద ఎత్తున కోటగిరి కి చేరుకొని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నాకు దిగారు. నాలుగు నెలల నుంచి మంచి నీళ్లు లేక తల్లడిల్లి పోతుంటే తమ సమస్యను పరిష్కరించని ,అధికారులు,గ్రామంలోని కొంతమంది పెద్దలు ,ఇప్పుడు తమ పని కాదన్నట్లు వ్యవహరిస్తున్నారని వారు బహటం గా ఆరోపించారు.

## హంగార్గ ఫారం జిపి కార్మికులకు ఉచితంగా దుప్పట్ల పంపిణీ..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలోని హంగర్గా ఫారం లో పంచాయతీ కార్మికులకు సోమవారం మాజీ సర్పంచ్ ఏ జాజ్ ఖాన్, సజ్జ ద్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉ చితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాపూరావు ,కృష్ణా నాయక్, వల్లొద్దీన్, నాసర్, నాగు, బుజ్జి బాబు, రబ్బాని, తదితర జిపి కార్మికులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## కామ్రేడ్ అనసూయ పార్థీవ శరీరాన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగింత



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కర్నాటి యాదగిరి జీవిత సహచరి కామ్రేడ్ అనసూయ (78) క్యాన్సర్ వ్యాధితో సోమవారం ఉదయం 6 గంటలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో మరణించారు. కామ్రేడ్ అనసూయ పార్థివ దేహానికి సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయం ఎన్.ఆర్ భవన్ కోటగల్లీలో విప్లవ నివాళి అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వనమాల కృష్ణ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ కే. రమ మాట్లాడుతూ కామ్రేడ్ కే. యాదగిరి జీవిత సహచరిగా జీవితాంతం విప్లవ పార్టీకి సేవలందించిన కామ్రేడ్ అనసూయకు కమ్యూనిస్టు విప్లవకారులకు ఆదర్శమన్నారు. కామ్రేడ్ యాదగిరి ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఎమర్జెన్సీ కాలంలో అజ్ఞాత జీవితంలోకి వెళ్ళినా, కుటుంబ భారాన్ని అనసూయక్క నిర్వహించిందన్నారు. కామ్రేడ్ యాదగిరి జీవిత సాహసరిగానే కాకుండా పార్టీ సభ్యురాలిగా మహిళా సంఘం నాయకురాలిగా విప్లవజమానికి చేదోడు వాదోడుగా ఉందన్నారు. చివరికి చనిపోయిన తర్వాత కూడా తన కళ్ళను లయన్స్ క్లబ్ వారికి, శరీరాన్ని ప్రభుత్వం మెడికల్ కాలేజీకి ఇచ్చి వైద్య విద్యార్థుల పరిశోధనకు ఉపయోగపడిందన్నారు. కామ్రేడ్ అనసూయ జీవితం కమ్యూనిస్టు విప్లవకారుల కుటుంబ సభ్యులకు ఆదర్శమన్నారు. సంతాప సభ అనంతరం కామ్రేడ్ అనసూయ కుటుంబ సభ్యులు, బంధువులు, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ శ్రేణులు ప్రభుత్వ మెడికల్ కాలేజీ వరకు ర్యాలీగా వెళ్లి కామ్రేడ్ అనసూయ పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించారు. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎస్ఎల్ పద్మ, వి. ప్రభాకర్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, సీఎల్సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రవీందర్, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు ఎం. నరేందర్, పి. రామకృష్ణ, ఎం. వెంకన్న, ఎం. సుధాకర్, బి. దేవారం డి. రాజేశ్వర్, సాయన్న, గంగన్న, ముత్తెన్న, మల్లేష్, కిషన్, మురళి, సత్యక్క, గోదావరి, గణేష్, రమేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్దుర్కి వద్ద ఇసుక ట్రాక్టర్ బోల్తా..

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



బోధన్ మండలం లోని కల్దుర్కి శివారులో సోమవారం రాత్రి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది.సిద్దాపూర్ మంజీర నది నుంచి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి గుద్దుకుని బోల్తా పడింది. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ లు వేగంగా నడపడం వల్ల అదుపు తప్పి బోల్తా పడింది.డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం జరగకుండా బయట బయటపడ్డాడు. ఆ సమయంలో అటువైపు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## అభివృద్ధి, ప్రజల అత్యవసర సమస్యల పరిష్కారం కొరకే పోచారం పార్టీ మారారు

**కాంగ్రెస్ నాయకుల వెల్లడి...**



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల అత్యవసర సమస్యల పరిష్కారం కొరకే ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారవలసి వచ్చిందని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్పీకర్ హోదాలో బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవరు అనే నానుడి ఉండేది. దానిని ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్ హోదాలో బాధితులు నిర్వహించి తిరిగి ప్రత్యక్ష ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపి చరిత్రను తిరగ రాసేలా చేసిన బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలిపారు. ఎంతో కష్టపడి గెలిపించిన బాన్సువాడ నియోజకవర్గం ప్రజలకు సంపూర్ణ స్థాయిలో న్యాయం చేయలేకపోవడం, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కుంటూబడడంతో దానిని చూసితట్టుకోలేకప్రత్యేకపరిస్థితుల్లో పార్టీ మారారు తప్ప, దాని వెనకాల వేరే ఉద్దేశం లేదని అన్నార బాన్సువాడ నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింతగా ముందుకు తీసుకెళ్ల డా నికే పార్టీ మారవలసి వచ్చింది అన్నారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల బిల్లులు ఆగిపోవడం, లిఫ్ట్ ఇరిగేషన్, చెక్ డ్యామ్ల నిర్మాణం పనులతో పాటు ఇతర అభివృద్ధి సంక్షేమ పథకాలు ముందుకు తీసుకెళ్లడానికే పార్టీ మార్చే నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. గత పది సంవత్సరాలలో పదివేల కోట్లు నిధులు ఇచ్చి బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేసిన అలనాటి ప్రభుత్వానికి బాన్సువాడ నియోజకవర్గం ప్రజల పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలిపారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో మారినందుకే 52 వేల కోట్ల రూపాయలతో బాన్సువాడ నియోజకవర్గం కేంద్రంలో రాబోయే 50 ఏళ్ల పాటు శాశ్వత తాగు నీటి పరిష్కారం కొరకు అమృత్ టు పథకం తీసుకువచ్చారని గుర్తు చేశారు. సిద్దాపూర్ రిజర్వాయర్ చందూర్, మోస్రా, లిఫ్ట్ ఇరిగేషన్, పనులు, బిఎస్సి నర్సింగ్ కాలేజ్, 100 పడకల నూతన ఆసుపత్రి, గిరిజన బాలికల గురుకుల పాఠశాల, మధ్యంతరంగా ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ బిల్లుల తోపాటు ఇతరత్రా అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకువచ్చి బాన్సువాడ నియోజకవర్గ నీ మరింత అభివృద్ధి చేయడం కొరకే ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. పార్టీ మారకుంటే అభివృద్ధి సంక్షేమ పథకాలకు నిధులు ఎక్కడినుండి వచ్చేవని ప్రశ్నించారు? బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు తన సొంత కుటుంబ సభ్యుల నీ, తనను నమ్ముకొని ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించుకున్న ప్రజల రుణం తీసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల కష్టసుఖాల పరిష్కారం కొరకే పోచారం శ్రీనివాస్ రెడ్డి నిరంతరం తప్పిస్తారని గుర్తు చేశారు. అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయన ఉద్దేశంతో వెళ్లారు తప్ప, ఇంకోటి కాదని అన్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్ష పార్టీలు గుర్తుపెట్టుకుని మాట్లాడాలని సూచించారు. బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి తప్ప పోచారం శ్రీనివాస్ రెడ్డికి వేరే ధ్యాస ఉండదని గుర్తు చేశారు. 41 ఏళ్ల పాటు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న గొప్ప వ్యక్తి గురించి ఆలోచించి మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి ,ఏరువాల కృష్ణారెడ్డి తో పాటు బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, అబ్దుల్ కలేక్, ఎజాజ్, గోపాల్ రెడ్డి, నార్ల సురేష్ గుప్తా, నార్ల రవీందర్ గుప్తా తోపాటు తదితర నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శ్రీహరి కొండపై భోగి వేడుకలు.. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తజనం..

**శ్రీవారి నామస్మరణల తో మారుమగిన శ్రీహరి గిరిలు...**



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్, తిమ్మాపూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం భోగి పండుగ పురస్కరించుకొని శ్రీహరి కొండపై భోగి మంటలు తో భక్తులు సంబరాలు జరుపుకున్నారు. భోగి మంటల్లో చేదుపకాలు దగ్ధమై,కొత్త ఆశల మెరుపులతో కొత్త దారులు చూపించాలి,ప్రతి కుటుంబం ప్రతి రోజు రాణించాలి,ఈ పండుగతో ఆనందం నింపుకోవాలి! ఆ శ్రీవారిని కోరుకున్నారు.ఉదయం నాలుగు గంటలకే కొండపై భోగి హోమంటలతో సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంత్రి పండుగ సందర్భంగా మొదటి రోజు వచ్చే భోగి పండుగ రోజున ప్రతి ఇంటి ముందు భోగిమంటలు వేసుకుంటారు. దీంట్లో భాగంగా తెలంగాణ తిరుమల దేవస్థానం లో భోగి మంటలు వేసుకుని ఓం నమో వెంకటేశాయ, గోవిందా.. గోవిందా అంటూ నామస్మరణ మధ్య శ్రీవారి గిరిలు మారి మోగిపోయాయి.తెలంగాణ తిరుమల దేవస్థానంలో భోగి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.

## బిక్కనూర్ మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్-వెంకటేష్ కుమార్ బిక్కనూరు మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఉండాలని మరిన్ని పండగలు జరుపుకోవాలని ప్రజలను టైమ్స్ ఆఫ్ వార్త తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## రుద్రూర్‌లో ప్రభుత్వ టీచర్ ఇంటిలో చోరీ..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**


బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలోని జయంసి కాలనీలో గవర్నమెంట్ టీచర్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. టీచర్ తన కుటుంబ సభ్యులతో రెండు రోజుల క్రితం హైదరాబాద్ కి వెళ్లారు. సోమవారం ఉదయం వచ్చి చూసేసరికి ఇంటికి తాళం లేకపోవడంతో గమనించి లోపలికి వెళ్లి చూడగా వస్తువులన్నీ చిందరవందగా పడేసి ఉ



ండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆదివారం రాత్రి చోరీ జరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. క్లూస్ టీం ద్వారా పూర్తి వివరాలు సేకరిస్తామని ఎస్సై సాయన్న వెల్లడించారు.

# రాజకీయంగా ఎదుర్కోలేక దిగజారుడు రాజకీయాలు చేస్తున్న బీఆర్ఎస్

- రామచందర్ నాయక్‌పై అసత్య ఆరోపణలను తిప్పి కొట్టండి
- ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబర్దార్ దేనికైనా సిద్ధం
- యువజన కాంగ్రెస్ పక్షాన అవాస్తవాలను ఎండగడతాం
- డోర్నకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు శాగంటి సందీప్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక చిన్న గూడూరు మండలంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డోర్నకల్ యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు శాగంటి సందీప్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ పై బురదజల్లే ప్రయత్నం ప్రతిపక్షం చేస్తుందని ఆరోపించారు. రామచంద్రు నాయక్ ఎలాంటి వాడు అనేది రాష్ట్రమంతా తెలుసని, రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి కుళ్ళు కుతంత్రాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. డాక్టర్ రామచంద్రనాయక్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలా కబ్జాకు ప్రయత్నం చేశాడు ఒకసారి ఆలోచన చేయాలి అని ప్రజలను కోరారు. అంతేకాకుండా పేదలకు వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో సూర్యాపేటలో దావ కానను ఏర్పాటు చేసి నిత్యం పేద ప్రజలకు అత్యంత తక్కువ ఖరీదుతో వైద్య చికిత్సలు అందిస్తున్న గొప్ప వ్యక్తి రామ చంద్రనాయక్ అని తెలియజేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ పైన మా ఎమ్మెల్యే అయిన రామచంద్రనాయక్ పైన అసత్య ఆరోపణలు చేస్తే యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంతకైనా తెగిస్తామని హెచ్చరించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి మండలాలలో యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండు చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు సీఎం రిలీఫ్ ఫండు మంజూరైన చెక్కులను మండల పరిధిలోని నేరడ గ్రామానికి నున్న గోపీచంద్ కు 55 వేల రూపాయలు గుండెపోగు కళ్యాణికి 24,500 కటూరి జీవమ్మ కు 43,500 రూపాయల చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అందజేసినారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చెన్నప్ప, ఆ గ్రామ ఇన్చార్జ్ ఓర్సు వీరభద్రం, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున్, వంగూరు రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె అఫ్జల్, మంకెన్న నాగేశ్వరరావు ,నున్న నాగయ్య ఆలస్యం వెంకయ్య, కందిమల్ల పానకాలు, పొన్నం రమేష్, సిపిఐ నాయకులు దూసర గోపి ,ఎస్ కే బాబు తదితరులు పాల్గొన్నారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసినారు

# ఆటోలలో ఇరువైపుల అదనపు సీట్ల తొలగించిన పోలీసులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఇరువైపులా ఉన్న అదనపు సీట్లను తొలగించారు. నిజామాబాద్ నగరంలోని బోధన్ బస్టాండు వద్ద ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఎస్సై చంద్రమోహన్, రహమతుల్లా, సిబ్బంది ట్రాఫిక్ నియమాలపైన ఆటో డ్రైవర్లుకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో అదనపు ప్యాసింజర్స్ ను కూర్చొనివ్వద్దని, డ్రైవర్స్ కు ఇరువైపుల అదనపు సీట్స్ పైన ప్రయాణీకులను అనుమతించవద్దని, ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, డ్రైవర్స్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని, వూఫర్ బాక్స్ ఆటోలలో ఉంచి సౌండ్ పొల్యూషన్ కలిగించవద్దని పలుసూచనలు చేశారు. ఇందులో భాగంగా సుమారు 20 ఆటోలలో డ్రైవర్లకు ఇరువైపుల అదనపు సీట్లు తొలగించి మరోసారి ప్యాసింజర్స్ నీ డ్రైవర్ ప్రక్కన అనుమతించరాదని హెచ్చరించారు. లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టిడిపిలో చేరికలు

## ఆహ్వానించి అభినందించిన జిల్లా అధ్యక్షుడు యాదగౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ ప్రాంత నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాద గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని అభినందించి పార్టీ కండువాతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ పరిది ఆర్మూర్ మున్సిపాలిటీ 26వ డివిజన్ కౌన్సిలర్ ఎస్ఆర్ రమేష్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ టికెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి కౌన్సిలర్‌గా భారీ మెజారిటీతో గెలిచారన్నారు. తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి నచ్చి చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని తెలుగు దేశంలో చేరారని ఆయన తెలిపారు. పై కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలోకి పలువురిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



ఇందులో భాగంగా బాల్కొండ నియోజకవర్గం అంబికా లింగం, ఆర్మూర్ నియోజక వర్గం నుంచి గడ్డం ప్రభాకర్, మహిళ నాయకులు బిందు, రాషిద తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, రేంజర్ల సురేష్, అంబిక సత్యనారాయణ, బొబ్బ నరసింహ, కల్లెడ గంగాధర్, గడ్డం ప్రభాకర్, చిలుక సత్యనారాయణ, అంబిక లింగం, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, పసుల రాజు, అర్సపల్లి అశోక్, పురుషోత్తం, గంగోని రాజేశ్వర్, పోశెట్టి, అక్తర్ బేగం, రమేష్, బిందు, రమ్య, రషీద బేగం, దేవి బాబు, అజీసుద్దీన్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ఐకమత్యంతో పాటు క్రీడా స్ఫూర్తిని చాటాలి

## సి ఎస్ ఐ చర్చ్ ప్రెస్ బీటర్ ఇంచార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



క్రీడా పోటీల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు ముఖ్యంగా క్రమశిక్షణతో మెలుగుతూ ఐకమత్యంగా, క్రీడా స్ఫూర్తితో ప్రాతినిధ్యం వహించాలని స్థానిక నిజామాబాద్ చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా సెంటనరీ చర్చ్ ప్రెస్ బీటర్ ఇంచార్జ్ రెవరెండ్ సిహెచ్ జార్జ్ సూచించారు. నిజామాబాద్ ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సిఎస్ఐ గ్రౌండ్ లో మెదక్ వర్సెస్ ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ మ్యాచ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరు క్రమశిక్షణను అలవరుస్తాయని, ఇలాంటి వేదికలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా గెలుపు ఓటములను పరిగణలోకి తీసుకోకుండా ప్రాతినిధ్యాలకు ప్రాధాన్యతని ఇవ్వాలని సూచించారు. ఒక స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించే ఈ పోటీలలో క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన ఆకాంక్షించారు. దూర ప్రాంతం నుంచి మెదక్ జట్టును ఆహ్వానించి ఆతిథ్యం ఇచ్చిన స్థానిక ఐఎఫ్ఎస్సి ఫుట్బాల్ క్లబ్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఇరుజట్లను పరిచయం చేసుకొని మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహాయక గురువు రెవరెండ్ ప్రకాష్, ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్ ఫౌండర్ బండారి భక్త పాల్, మెదక్ ఫుట్బాల్ క్లబ్ ఫౌండర్ ప్రకాష్, నిర్వాహకులు తమ్మాడి డేవిడ్ ప్రసన్న కుమార్, నిజామాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జావిద్, బొబ్బిలి మురళి, ఎండల ప్రదీప్, జుంబరాతి అనిల్, శివ, వరప్రసాద్, సమర రవి, ప్రమోద్ కుమార్, స్టాలిమ్, జాన్ మిల్టన్, సురేష్, మొహమ్మద్ ఆమేర్ అలీ, అరుణ్, తదితరులున్నారు.



# ఆల్ ఇండియా నేషనల్ సాఫ్ట్ బాల్ లో గోల్డ్ మెడల్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్






ఆల్ ఇండియా నేషనల్ సాఫ్ట్ బాల్ లో గోల్డ్ మెడల్, మాక్లూర్ మండల ఒడ్డడ్ పల్లి గ్రామానికి చెందిన దుడ్డు కీర్తన సాధించింది. ఇండియన్ నేషనల్ గేమ్స్ జమ్మూ కాశ్మీర్లో నిర్వహించిన సాఫ్ట్ బాల్ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ఒడ్డడ్ పల్లి గ్రామస్తులు, గ్రామ అం బేద్కర్ సంఘం నాయకులు, అభినందనలు తెలిపి, పుష్పగుచ్ఛమిచ్చి, శాలులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ రాముడొల్ల ప్రవీణ్, ఒడ్డెటమ్మా దేవా లయం మాజీ చైర్మన్ బడుగు సత్యం మాట్లాడుతూ, దుడ్డు కీర్తన చదువుతోపాటు క్రీడల్లో రాణి స్తూ జాతీయ స్థాయిలో బంగారు పథకం సాధించి, మా గ్రామానికి మంచి పేరు తెచ్చిందని, ఇకముందు అనేక విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. అనం తరం కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు వార్డ్ మెంబర్ చింతల మోహన్, హిందూర్ ఒడ్డెన్న, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పంగిర చిరంజీవి, అలాగే రమేష్, వినయ్, సుధన్, గ్రామ పెద్దలు టి గంగాధర్, వడ్డెన్న, సాయిలు, ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ ఒడ్డెన్న, గ్రామ ప్రజలు, తదితరు పాల్గొన్నారు.

# రాజ నరేందర్ గౌడ్‌ను సన్మానించిన బీసీటియు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రాంతీయ రవాణా సంస్థ అథారిటీ సభ్యుడిగా నియమితులైన బిసి నాయకుడు రాజా నరేందర్ గౌడ్ ను ఆయన స్వగృహంలో బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, గౌరవ సలహాదారులు రమణ స్వామి, ఇందల్వాయి మండల బిసిటియు అధ్యక్షులు గంగా మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయనుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26వ తేదీ నుంచి ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రభుత్వం అమలులోకి తెస్తోందని అన్నారు. అర్హులైన కుటుంబాలకు రెండు విడతలలో రూ.6వేలు చొప్పున ప్రతీ సంవత్సరం రూ.12,000 నేరుగా వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు అయి ఉండి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ స్పష్టం చేశారు. భూభారతి (ధరణి) పోర్టల్ ఆధారంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భూమి లేని అర్హత కలిగిన వ్యవసాయ కూలీ కుటుంబాలన్నింటికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించేలా సంబంధిత అధికారులను ఆదేశించామని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామసభలలో లబ్ధిదారుల ముసాయిదా జాబితాను చదివి వినిపించిన మీదట తుది జాబితాను ఆమోదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ గ్రామ సభలో ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లైతే, సంబంధిత ఎంపీడీఓ వాటిని పరిశీలించి, నిర్ణీత గడువు లోపు పరిష్కరిస్తారని అన్నారు.

# ఎడపల్లి మండలంలో ఘనంగా భోగి పండగ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో భోగి పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు.పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేశారు.మహిళలు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు.మరోవైపు ఉదయాన్నే భక్తులు ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.సంక్రాంతి కోసం నగరవాసులు స్వగ్రామాలకు రావడంతో సందడి నెలకొంది. హరిదాసులతో పాటు అలంకరించిన బసవన్నలు ఇంటింటికీ తిరగడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
14-01-2025


# తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి సంబరాలు..!

- ఊరూరా సంక్రాంతి సంబరాలు
- ఇంటింటా సంతోషాల సందడి
- జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన భోగ భాగ్యాల భోగి ఆనందాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి







తెలంగాణా పల్లెలు బతుకు తెరువుకోసం నగరాలకు తరలిపోయిన పల్లెలు మళ్లీ తమ పల్లె లొంగిలలో పెద్ద పండుగ మూడు రోజుల సంబరాలు ఇంటింటా సంతోషాలు రంగురంగుల ముగ్గులు మధ్యలో కొలువైన గొబ్బెమ్మలు ఇళ్ళ ముంగిట ధాన్యం రాశులు గంగిరెద్దుల విన్యాసాలు సంక్రాంతి పండుగకు స్వాగతం పలికాయి సంక్రాంతి పడుగకు నగరాలన్నీ పల్లె మట్టి వాసన కోసం పరుగులుపెట్టాయి.పోటీ ప్రపంచంలో తీరిక లేకుండా ఉదయం లేచినప్పటి నుండి ఉరుకులు.. పరుగులు పెట్టుకుంటు ఎవరి హడావిడిలో వారు అలసిపోయిన ప్రజలకు సంక్రాంతి వేడుకకు మాత్రం పల్లెలకు తరిపోతారు. ఎంత కష్టమైన.. ఎంత ఖర్చైనా వెనుకాడకుండా పల్లె ఒడిలో వాలిపోయారు..తనను వదిలి వెళ్లిన బిడ్డలకు తలచుకున్న పల్లెలు సంక్రాంతికి తిరిగి వచ్చే బిడ్డల పాదాలను పల్లె తల్లి తనివితీరా ముద్దాడుతున్నాయి. సంక్రాంతికి తిరిగి వచ్చిన బిడ్డలకు స్వచ్ఛమైన గాలిని ఇచ్చి..కల్మష్మం లేని ఆత్మీయతను అందిస్తుస్తోంది పల్లెతల్లి. ఏడాదికోసారి ఊరికి ఉత్సవాన్ని తెస్తున్న ఆ బిడ్డను చూసి పులకించిపోయింది. పుట్టి పెరిగిన ఊరి గాలి సోకగానే..చిన్నప్పుడు ఆడుకున్న ఆ మట్టి పరిమళం తగలగాతద ఏదో తెలియని ఆనందం..ఉద్వేగం నూతన ఉత్తేజం ఒక్కసారిగి ముప్పిరిగొనగా ఆమాంతం పల్లెతల్లిని వాటేసుకుని ఏడాదిగా పడిన అలసటను..ఒత్తిళ్లను మరిచిపోయి సేదతీరుతున్నారు ప్రజలు.పైరగాలి తాకగానే తనవు..పచ్చదనాన్ని పరుచుకున్న పొలాల్ని చూసి హృదయం ఉప్పొంగిపోగా.. తమకు ఆహ్వానం పలుకే పక్షుల కిలకిలా రావాలు.. ఎక్కడో సుదూర తీరాన చెట్టుపై నుంచి లీలగా వినిపిస్తున్న కోయిలమ్మ కూనిరాగాలు ఇవన్నీ ఒక్కసారిగా చుట్టుముట్టగా ఇంటి లోగిళ్ల ముందు అత్యంత శోభాయమానంగా స్వాగతం పలికే రంగు రంగుల రంగవల్లికలు.. సిగలో గుమ్మడి పువ్వులతో ముస్తాబైన గొబ్బెమ్మలు.. గంగిరెద్దుల సందళ్లు..ముగ్గుల ఒడిలో పులికిపోతున్న దృశ్యాలు ఓహ్ వీటిని మరచి ఎలా బ్రతుకుతున్నామా అనుకుంటు సంక్రాంతి వేడుకల్లో మైనమరచి పోతున్నారు నగరాల నుండి పల్లెలకు తరలిన ప్రజలు. భక్తిపారవశ్యంలో హరిదాసు కీర్తనలు.. పిండివంటల ఘుమఘుమలు..గుడి వద్ద..వీధుల్ల కూడళ్లలో ఆడ పడుచుల ముగ్గులు ఇలా ఇలా ఎక్కడ చూసినా పల్లెలు సంక్రాంతి సందడితో వెలిగిపోతున్నాయి. పండుగ శోభతో పల్లె లోగిళ్లన్నీ వెలిగిపోతున్నాయి. ఆస్ట్రేలియా, అమెరికా, తదితర దేశాల్లో ఉన్న వారు సైతం కుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాలు జరుపుకొనేందుకు రెక్కలు కట్టుకుని పల్లెతల్లి ఒడిలో వాలిపోయారు. జనవరి 15 సంక్రాంతి పండుగ కావడంతో గ్రామాల్లో పండగ సందడి పతాక స్థాయికి చేరింది. ఆడపడుచులు ఇళ్ల ముంగిట ముగ్గులతో పోటీ పడుతుంటే మగవారి కోసం కోడి పందేల బరులు సిద్ధమయ్యాయి

## కేంద్ర సాహిత్య పురస్కారం అందుకున్న రమేశ్ కార్తీక్ నాయక్

అభినందించిన జిల్లా రచయితలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఒడిషా రాష్ట్రంలోని భువనేశ్వర్ లోని ఉత్కల్ విశ్వవిద్యాలయంలో 2024 సంవత్సరానికి గాను సోమవారం సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ చేతుల మీదుగా నిజామాబాద్ కు చెందిన రమేశ్ కార్తీక్ నాయక్ తెలుగులో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారాన్ని అందుకున్నారు. గతంలో హరిదా రచయితల సంఘం హరిదా సరస్వతి రాజ్ యువ పురస్కారాన్ని అందుకున్న రమేశ్ కార్తీక్ నాయక్ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకోవడం పట్ల హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, క్యాతం సంతోష్ కుమార్ తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్, ప్రముఖ కవులు పంచరెడ్డి లక్ష్మణ, డాక్టర్ కాసర్ల నరేష్ రావు, డాక్టర్ గంట్యాల ప్రసాద్, తిరుమల శ్రీనివాసార్య, డాక్టర్ ముద్దుకూరి సాయిబాబు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య అతిధిగా ఆంగ్ల కవి, రచయిత జెర్రీ పింటో పాల్గొన్నారు. అకాడమీ కార్యదర్శి స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష నుంచి రమేశ్ కార్తీక్ నాయక్ తన తొలి కథల సంపుటి 'ధావ్లో- గోర్ బంజారా కతలు' పుస్తకానికి ఈ అవార్డును అందుకున్నారు. ఈ పురస్కారం అందుకున్న తొలి గిరిజన, యంగెస్ట్ (26) తెలుగు రచయిత రమేష్ కావడం గమనార్హం . ధావ్లో-గోర్ బంజారా కతలు, తెలుగు రాష్ట్రాల్లోని గోర్ బంజారా అనే గిరిజన సంచార తెగల జీవిన శైలికి అద్దంపట్టిన కథలు. గోర్ బంజారాల సామాజిక-ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను లోతైన సున్నితత్వం మరియు సామాజిక శ్రద్ధతో చిత్రీకరిస్తుంది ఈ సంపుటి. అద్భుత కథా సాంకేతికత, సంప్రదాయం, గోర్ బంజారాల ఆచారాలు, సంస్కృతి యొక్క ఖచ్చితమైన కథనం, ఆకట్టుకునే పాత్ర, భాష యొక్క అద్భుతమైన ఉపయోగం ఈ కథల కొన్ని విశిష్ట లక్షణాలు. ఇవి నిజామాబాద్ జిల్లా రచయితలుగా తాము గర్వించదగిన క్షణం అని, ఆయన ఉత్కృష్టమైన సాహిత్య చేస్తూ మరిన్ని జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని ఘనపురం దేవేందర్ ఆకాంక్షించారు.

## హనుమాన్ నగర్ నూతన కమిటీ ఏర్పాటు

అధ్యక్ష కార్యదర్శులుగా ఎండల కిషన్, బొబ్బిలి కిషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని హనుమాన్ నగర్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అమ్మ నగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, కాలనీ అభివృద్ధికి పాటు పడాలని నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. దీనికై త్వరలోనే ప్రజా ప్రతినిధులను కలవాలని నిర్ణయించారు.

### నూతన కమిటీ ఇదే

అధ్యక్షునిగా యెండల కిషన్, అసోసియేటడ్ అధ్యక్షునిగా మాడవేడి వినోద్ కుమార్, గౌరవ అధ్యక్షునిగా దగ్గుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా బొబ్బిలి కిషన్,కోశాధికారిగా మహేందర్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా దొంతుల సందీప్, ఉపాధ్యక్షునిగా ప్రవీణ్, కార్యదర్శులుగా రవి, రాజు, శ్రీనివాస్, ఈశ్వర్ ఉన్నారు.

## ఇందూరు తిరుమలలో కన్నులపండువగా 'శ్రీ గోదా రంగనాథ' కళ్యాణం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ రూరల్ మండలంలోని నర్సింగ్ పల్లి ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో "శ్రీ గోదా రంగనాథ" కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. గోదా కళ్యాణంతో పరమ పవిత్రమైన ధనుర్మాసం ముగుస్తుందని ఆచార్యులు సంపత్ కుమారాచార్య తెలిపారు. గోదాదేవి ఎంతో నిష్టతో "శ్రీ వ్రతం" చేసి రంగానాథుడిని కళ్యాణమాడి వారిలో లీనమైందని తెలిపారు. ధనుర్మాసంలో "తిరుప్పావై" పఠనం మనకు వైకుంఠ నాధుడిని హృదయానికి చేరువ చేస్తుందని అన్నారు. గ్రామస్థులు, చుట్టు పక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ కుమారాచార్య, విజయ్ స్వామి, ఆలయ ధర్మకర్తలు శ్రీమాన్ నర్సింహ రెడ్డి దంపతులు, నర్సారెడ్డి, రమేష్, నరాల సుధాకర్ దంపతులు, మురళి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పతంగులు ఎగరవేస్తూ.. చిన్నారుల ఫుల్ జోష్...!



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఇళ్ల డాబాలపైన పతంగులను ఎగరవేస్తూ 'కీంచ్ కట్.. డీల్ మార్' వ్యూహాలతో ఒక్కో పతంగిని తెంపుతూ ఫుల్ జోష్ లో జరిగే కైట్ ఫైట్స్ మంచి హుషారును పంచుతాయి. సంక్రాంతి పండగకు గాలిపటాలు ఎగరవేయడం కూడా సాధారణమే. ఇందులో భాగంగా విభిన్న ఆకృతులతో కూడిన పతంగులు ఎగరవేయడం, అత్యంత ఎత్తులోకి ఎగరవేయడంతో మాంజా దారాలతో పతంగులను తెంపే పోటీ విశేషంగా ఆకర్షిస్తాయి. సూర్య భగవానునికి అభివాదం తెలుపుతూ పతంగులను ఎగరవేస్తారు.ఉదయపు సూర్య కిరణాలు శరీరాన్ని తాకితే ఆరోగ్యకరం, విటమిన్ డి అందుతుంది. ఎండ వేడిమి అనేక రకాల చర్మ సమస్యలు, సీజనల్ వ్యాధుల నుండి కాపాడుతుంది. కాబట్టి మకర సంక్రాంతి రోజున ఉదయాన్నే సూర్యకిరణాలు శరీరానికి తాకితే వాటి ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. ఆకాశాన్ని తాకే గాలిపటం ఉన్నత స్థితి చిహ్నంగా చెప్తారు. ఆలోచనలు ఉన్నతంగా ఉండి,సరైన ఆధారం, నియంత్రణ ఉంటే జీవితం కూడా అంతే ఉన్నతంగా ఉంటుంది. పట్టు తప్పినా, ఆధారం లేకపోయినా జీవితం తలకిందులు అవుతుంది. పతంగులు ఎగరవేయటంలో కూడా ఇదే నీతి ఇమిడి ఉంటుందనే ఇంకో వాదన ఉంది.ఏది ఏమైనా, మన సంప్రదాయాలను గౌరవించడం, మన సంస్కృతిని కాపాడుకోవడం మన ధర్మం. ప్రతి పండగకి దానికి ఉన్న సంప్రదాయాలు పాటిస్తేనే అది మన నుంచి మన తరువాతి తరం వారికి చేరుతుంది. అప్పుడే పండగలకు అర్థం ఉంటుంది.

## భారత రాష్ట్ర సమితి పార్టీ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలోనాగులవంచ గ్రామం లోని వంకాయల పాటి లచ్చయ్య ఇంటిలో గ్రామ శాఖ అధ్యక్షులు శిలివేరు సైదులు అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఉచిత అబద్ధపు హామీల పై ప్రజలలోకి తీసుకెళ్లి ఇంటింటా ప్రచారంచేయలని ఎనిమిది ఏకగ్రీవ తీర్మానాలను ఆమోదించడం జరిగింది . జరగబోయే గ్రామ పంచాయితీ ఎన్నికలపై చర్చించి సభ్యుల సూచనల మేరకు వారి సలహాలను తీసుకొని పార్టీని బలోపేతం చేయడం పై ఈ సమావేశం చర్చించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస...!

ధ్యానం సర్వరోగ నివారిణి..ధ్యాన రత్న కాటేపల్లి శైలజ





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతుందని ధ్యాన రత్న కాటేపల్లి శైలజ అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం అందనాలపాడు గ్రామంలో వేముల జయ శ్రీహరి రావు నిర్మించిన శ్రీ సీతారామ మెర్కాబ పిరిమిడ్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సరియైన అవగాహనతో చేసే సాధనలోనే పూర్తి ఫలితం దాగి వుంటుందని శ్వాస మీద ధ్యాస ద్వారా ఆలోచనా రహితస్థితి ని చేరుకున్న క్షణంతోనే ఆత్మజ్ఞాన ఉషోదయమౌతుందని అన్నారు.ఇదే సరియైన ధ్యానం అని శ్వాస మీద ధ్యాస ప్రయత్నం చేసిన ప్రతి ముముక్షువుకూ వెంటనే అర్థమయి తీరుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పిరిమిడ్ లో ధ్యానం చేయుట వల్లన కలిగే లాభాల గురించి వివరించారు. పిరమిడ్ లో ధ్యానం చేసే వారికి అద్భుత ఫలితాలు ఇస్తుందని అన్నారు. పిరమిడ్ లో ధ్యానం చేస్తే మూడు రేట్లు శక్తి వస్తుందని ప్రకృతి సహజంగా ఉండే విశ్వమయ ప్రాణశక్తి పిరమిడ్ ఆకారంలో ఎక్కువగా ఉంటుందని చెప్పారు. పిరమిడ్ ఎంత ఎక్కువగా ఉపయోగించుకుంటే అంత మంచి ఆరోగ్యం మనకు లభిస్తుందని అన్నారు. ధ్యానం చేయడం వలన ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, సంకల్పశక్తి, ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం, శరీరంలో నాడీ మండల శుద్ధి జరిగి బిపి, షుగర్, తలనొప్పి, థైరాయిడ్, గుండె నొప్పి నుండి క్యాన్సర్ వరకు అన్ని అనారోగ్యాలు తొలగించే శక్తి ధ్యానంలో ఉందని అన్నారు.కావున అందనాలపాడు గ్రామంలో నిర్మించిన పిరమిడ్ కేంద్రంలో గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రజలు వచ్చి ధ్యానం చేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అప్పారావు, హరినాధరావు, మోహన్ రావు, సాంబశివరావు, సుబ్బారావు, గ్రామస్తులు తదితరులున్నారు.

## నూతన రామాలయాన్ని సందర్శించిన కాంగ్రెస్ మండల కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలో నేరడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయాని కాంగ్రెస్ మండల కమిటీ సోమవారం సందర్శించింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామాలయ నిర్మాణానికి ఎంత ఖర్చు వస్తుంది దాన్ని రా మెటీరియల్ డిజైన్స్ ఎక్కడి నుంచి తీసుకొచ్చారు. ఇంత తొందరగా దేవాలయం నిర్మాణం చేపట్టటం చాలా గొప్ప విషయం అన్నారు. దేవాలయ కమిటీ ఊరు మొత్తం సహకారాలు అందించడం అనేది విశేషం అన్నారు. దేవాలయం నిర్మాణం చేపట్టి అతి తక్కువ కాలంలో పూర్తి చేయడం దైవ సంకల్పం అన్నారు . కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు, మండలి యువజన కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున్, పందిళ్ళపల్లి ఎంపీటీసీ ఓర్స్ వీరభద్రం, మండల నాయకులు వంగూరు రమేష్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పెరిక నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మనం చిన్నప్ప, ఎస్.కె అఫ్జల్ సాహెబ్, గ్రామం ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు,ఆలస్యం అంకయ్య, నున్న నాగయ్య, కందిమల్ల పానకాలు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
14-01-2025


## క్రీడాకారులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యం




టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

క్రీడాకారులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని యాచారం మాజీ సర్పంచ్ లతారమేష్ అన్నారు. సోమవారం క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని దానితోపాటు మానసిక ఆనందాన్ని వర్తింపజేస్తాయని, శారీరిక దృఢత్వం పెరుగుతుందని ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు ఒక ప్రత్యేక క్రీడాకారిగా గుర్తింపు తెచ్చుకోవాలని మండల స్థాయి, జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో తండా నాయకులు పాల్గొన్నారు.

# జపాన్‌లో భూకంపం..సునామీ హెచ్చరికలు జారీ

జపాన్‌లో భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9 గంటల సమయంలో దేశ నైరుతి ప్రాంతంలో 6.9 తీవ్రతతో ప్రకంపనలు నమోదైనట్టు దేశ వాతావరణ ఏజెన్సీ తెలిపింది. క్యుషు ద్వీపం లోని మియాజాకి ప్రాంతంలో 30 కిమీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్టు వెల్లడించింది.న ఈ క్రమం లోనే మియాజాకితోపాటు కొచీ ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. భూకంపం సంభవించిన 30 నిమిషాల్లోనే ఒక మీటరు ఎత్తైన సునామీ అలలు తీరాన్ని తాకినట్టు స్థానిక మీడియా తెలియజేసింది. నష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ముందు జాగ్రత్త చర్యగా కొన్ని తీర ప్రాంతాల్లోని నివాసితులను ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు.

మియాజాకి స్టేషన్‌లో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. క్యుషులో ఓ వ్యక్తి స్వల్పంగా గాయపడినట్టు స్థానిక మీడియా వెల్లడించింది. గత ఏడాది ఆగస్టు లోనూ జపాన్‌లో రెండు భారీ భూకంపాలు సంభవించాయి. 6.9 ,7.1 తీవ్రతతో ఏర్పడిన రెండు శక్తిమంతమైన భూకంపాలు నైరుతి దీవులైన క్యుషు, షికోకులను కుదిపేశాయి. అనేక ప్రాంతాలకు అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. గత ఏడాది జనవరి 1న సుజు, వాజిమా పరిసర ప్రాంతాల్లో 7.6 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపంలో 300 మందికి పైగా మృతి చెందిన విషయం తెలిసిందే.




## దోమకొండ కోటలో కవి కాసర్లకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



సాహిత్య సమాలోచన కార్యక్రమానికి కింద కామారెడ్డి జిల్లా దోమకొండ సంస్థానంలోని కోటలో కామినేని వంశ వారసులు కామినేని అనిల్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సాహిత్య కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ప్రాచీన తెలంగాణ సాహిత్యం, జానపద సాహిత్యం అనే అంశాల మీద ఒకరోజు సభ జరిగింది. తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వెల్దండ నిత్యానందరావు, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ సభలో ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి డాక్టర్ సంగనభట్ల నరసయ్య, ఆచార్య మసన చిన్నప్ప, డాక్టర్ శాస్త్రుల రఘుపతి, డాక్టర్ వి. శంకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తదనంతరం జరిగిన కవి సమ్మేళనానికి ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక అధ్యక్షులు ప్రముఖ కవి, డాక్టర్ కాసర్ల నరేశ్ రావు అధ్యక్షత వహించారు. ప్రాచీన తెలంగాణ వైభవం అనే కవితను కాసర్ల వినిపించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన 18 కవులు ఈ కవి సమయములో పాల్గొన్నారు. నిజామాబాద్ నుంచి ప్రము ఖ కవులు డి. ప్రవీణ్ కుమార్ శర్మ, డాక్టర్ అన్నం దాసు జ్యోతి పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ కాసర్లను కవులను కామినేని అనిల్ ఘనంగా సత్కరించారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు..

**విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు సహకరించాలి**

**నారాయణ విద్యా సంస్థల ఏజియం వేణుగోపాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానందనగర్ డివిజన్ పరది మాధవరం కాలనీలో నారాయణ పాఠశాల విద్యార్థులు ముందుస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు ప్రముఖ పాత్ర వహించి ముగ్గుల పోటీలలో పాల్గొని వారి ప్రతిభ చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ విద్యా సంస్థల ఏ. జి. యం వేణుగోపాల్ మాట్లాడుతూ మా పాఠశాలలో కుల మత బేధాలు లేకుండా అన్ని పండులను ఒక ఉత్సవంగా జరుపుకుంటామని, అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడూ మాకు సహకరిస్తారని అదేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారి సహాయ సహకారాలు మాకు తోడుంటే ప్రతి ఒక్క విద్యార్థిని గొప్ప స్థానంలో నిలబెట్టగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేత, ఆర్.ఐ. కృష్ణ ఏ ఓ అవినాష్, అకడమిక్ డీన్ ప్రత్యూష, వైస్ ప్రిన్సిపల్స్ కవిత, లక్ష్మి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**తెలియజేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు తెలుగు రాష్ట్రాల ప్రజలకి సంక్రాంతి పండుగ, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ పచ్చని తోరణాలు రంగురంగుల రంగవల్లులు బసవన్నల ఆటపాటలు సంక్రాంతి పండుగ రాష్ట్ర ప్రజల జీవితాలలో సరికొత్త కాంతి నింపాలని అన్ని వర్గాల ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**సీనియర్ పాత్రికేయులు నజీరుద్దీన్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి (పొంగల్) పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు, టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు నజీరుద్దీన్(నజీర్). సోమవారం ఏర్పాటు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పరస్పర సహకారంతో అభివృద్ధిలో పోటీపడి దేశంలోనే ఆదర్శ రాష్ట్రాలుగా నిలవాలన్నారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల జీవితాలు రంగు, రంగులుగా ఉండాలని, ప్రజలకు అంతా మంచే జరగాలన్నారు. పండుగ సందర్భంగా నగరం నుండి తమ తమ ప్రాంతాలకు వెళ్లిన వాళ్ళు సంతోషంగా పండుగను జరుపుకొని క్షేమంగా తిరిగి నగరాన్ని చేరుకోవాలని భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు.

## తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బాలానగర్ సీఐ నర్సింహా రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలుగు వారి పండుగ సంక్రాంతి సందర్భంగా తెలుగు ప్రజలకు బాలానగర్ సీఐ నర్సింహా రాజు సోమవారం కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి మీకు సుఖసంతోషాలను, భోగభాగ్యాలను కనుమ కమనీయమైన అనుభూతులను అందించాలని, స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..

## సైబర్ నేరాలపై అవగాహన.. ఆర్బిఐ వారి క్యాలెండర్ ఆవిష్కరణ...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కోనా పూర్ గ్రామంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రంబాన్సువాడ. స్వచ్ఛంద సేవా సంస్థ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ ఎస్ టి )ఆధ్వర్యంలో ఆర్.బి.ఐ వారి క్యాలెండరు ను బాన్సువాడ ఎస్సై త జో ద్దీన్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే బ్యాంకు లలో అందించే సేవల గురించి,,సైబర్ నేరాల పైన అవగాహన జాగ్రత్తలు, ఏటీఎం వాడడం వల్ల ఉపయోగాలు, డిజిటల్ పేమెంట్స్, భీమాపథకాలు పిఎంఎస్‌బి వై, పిఎంజెబి వై పైన అలాగే ఆపే ,సుకన్య సమృద్ధి యోజన పథకాల పైన అవగాహన కార్యక్రమంనిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఎస్సై ఎండి త జో ద్దీన్, కానిస్టేబుల్ శంకర్, ఎస్బిఐ సర్వీస్ పాయింట్ భాస్కర్ తో పాటు కౌన్సిలర్స్ బాలకృష్ణ, పర్వయ్య, అనుదీప్, ఐకెపి, సీ ఏలు ,ప్రజలు, మహిళలు, పాల్గొనడం ,జరిగింది.

## రాజాపూర్‌లో మాల కుల సంఘ సమావేశం

**నిర్వహించిన డివిజన్ అంబేద్కర్ సంఘ సభ్యులు....**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్ వాడడివిజన్ పరిధిలోని బిచ్కుంద మండలం, రాజాపూర్ గ్రామంలో మాల మహానాడు మాల కుల సంఘం సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహాఏర్పాటు కోసం నిర్వహించిన సమావేశంలో ఏప్రిల్ 14అంబేద్కర్ జయంతి కంటే ముందే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలు జరిగే విదంగా రాజాపూర్ గ్రామాకుల సంఘ పెద్దలు గ్రామ పెద్దలు నాయకుల సహకారంతో ఏర్పాటు చేసుకోవాలని ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవిబాన్స్ వాడ డివిజన్ అంబేద్కర్ సంగంఉపాధ్యక్షులు మన్నె సాయిలు జుక్కల్ అంబేద్కర్ సంగం సీనియర్ నాయకులు పరుశురాం, గైని ప్రవీణ్ కుమార్ సంఘ సభ్యులకు కోరారు. ఈ కార్యక్రమంలో బాన్స్ వాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేర్రె నరసింహులు, చిల్లర్గి అంబేద్కర్ సంగం నాయకులు శంకర్, రాజాపూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జి. సాయిలు, గ్రామ కార్యదర్శి రఘునందన్, అంబేద్కర్ సంగం నాయకులుసాయిలు ,రాజు, వినోద్,తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోదాదేవి కళ్యాణం

**ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం భరత్ నగర్ కాలనీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నెలకొన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం గోదాదేవి కళ్యాణం కన్నుల పండుగలా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళ్యాణోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు కళ్యాణం సందర్భంగా దేవేరులను, పూలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు కళ్యాణ అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కుక్కల రమేష్, తూము సంతోష్ ,రాజ్ పటేల్, బాల నరసింహ ,కిట్టు ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయవాది మొయిన్ ఆహేమద్ ఖాద్రిను కలిసిన మస్జీద్ -ఏ -నూర్ కమిటీ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని ఇస్లాంపురా కాలనీ మర్కజ్ -ఏ - ఆహేలేసున్నతుల్ జమాత్ మస్జీద్ -ఏ - నూర్ కమిటీ అధ్యక్షుడు షేక్ నయీమ్ రజ్వి ఆధ్వర్యంలో సోమవారం హైకోర్టు న్యాయవాది మొయిన్ ఆహేమద్ ఖాద్రి ను లింగంపేట్ మండల కేంద్రంలోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది..ఈ కార్యక్రమం లో నూర్ కమిటీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇషాక్,కార్యదర్శి అబ్దుల్ రజాఖ్,మత పెద్దలు మహేబూబ్ భాయ్,కమిటీ సభ్యులు సయ్యద్ అత్తర్ హష్మీ,తదితరులు పాల్గొన్నారు..

## టీటీడీ ఆలయాన్ని దర్శించుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారు తెలంగాణ తిరుమల దేవస్థానము (టీటీడీ) లో స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .అనంతరం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ గోదా రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పోచారం .ఈ కార్యక్రమంలో పోచారం శంభు రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు, బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు ,పాల్గొన్నారు.

## జంగారెడ్డి గూడెం శ్రీ మద్ది ఆంజనేయస్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెం శ్రీ మద్ది ఆంజనేయస్వామి ఆలయం లో స్వామివారిని దర్శించుకున్న అనంతరం వేద పండితుల ఆశీర్వచనం అందుకున్న కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కృష్ణా రావు ని శాలువాతో సత్కరించి స్వామివారి చిత్ర పటాన్ని, తీర్థ ప్రసాదములు అందజేశారు...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
14-01-2025
6

# 4 పథకాలు.. రూ.45వేల కోట్ల ఖర్చు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించే నాలుగు సంక్షేమ పథకాలకు రూ.45 వేల కోట్ల నిధులను ఖర్చు చేయబోతుందని డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డితో క లిసి సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మా ట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ళకు రూ .22 వేల 500 కోట్లు, రైతు భరోసా పథకానికి రూ. 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.2వేల కోట్లు, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేస్తున్నామ ని అన్నారు. ఈ నాలుగు కొత్త పథకాల అమలులో ఎక్కడ ఎవరికీ సందేహాలు అవసరం లేదని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అమలుకు సంబంధించి విధి విధానాలు లోతుగా చర్చించిన తర్వాతే కేబి నెట్ ప్రకటన చేసిందని తెలిపారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు. రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా, వ్యవసాయశాఖ రైతు భరోసా పథకాన్ని అమలు చే స్తామని తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉండి భూమి లేని వ్యవసాయ కుటుంబాలు 20 రోజులు ఉపాధి హామీ పనిచేసినట్లయితే ఇందిరమ్మ ఆత్మీ య భరోసా పథకం అమలవుతుందని అన్నారు. ఈ నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులను పారదర్శకంగా గ్రామసభల్లో ఎంపిక చే యాలన్నారు. ఇందులో ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, ప్రతి గ్రామసభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని కోరారు. ఇచ్చిన మాట మేరకు దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధం గా రెండు నెలల వ్యవధిలో రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లోకి రూ. 22 వేల కోట్లు జమ చేసినప్పటికీ పెద్దగా ప్రచారం జరగలేదన్నారు. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నెల నుంచి అమలు చేయబోయే నాలుగు కొత్త పథకాలకు గ్రామసభలు ఏర్పాటు చేసి అందరికీ తెలిసే విధంగాపథకాలు అందజేయాల్సిందిగా అధికారులను ఆదేశిం చారు. ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరడం ఎంత ముఖ్యమో, అనర్హులకు అందకుండా వృథా కాకుండా చూడడం కూడా అంతే కీలకమని తెలిపారు. భూసేకరణ జరిగిన భూములు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు కాకుండా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం అందుతుందని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి రూ.12 వేలు అందిస్తామని, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఆహారభద్రత చట్టాన్ని దేశంలో ప్రవేశపెట్టారని, నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులలో నూతన సభ్యుల నమోదు వివరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ అం శంలో అధికారులు మానవీయ దృక్పథంతో పనిచే యాలని ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడు తూ..అధికారులు అప్రమత్తంగా ఉ ంటూ వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఎక్కడా పెట్టుబడి సహాయం చేరవద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన వారి కి సహాయం అందేలా చూడాలని కోరారు. లే అవుట్, నాలా, భూసేకరణ, పరిశ్రమల, మైనింగ్ భూముల సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామ శాటిలైట్ మ్యాప్ ద్వారా పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.

## చెన్నకేశవస్వామి దేవాలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలంలోని చెన్నకేశవ స్వామి దేవాలయ నూతన కమిటీ ని గుడి ఇవో రామకోటేశ్వరావుచైర్మన్ గా యడ్లపెల్లి శ్రీనివాసరావు,ధర్మకర్తలుగా కొమ్మిని రామారావు, దేశబోయిన వెంకటేశ్వర్లు, పెద్ద గౌండ్ల వెంకటనారాయణ, తూము బిక్షం, చెరుకుపల్లి అరుణ,వీరితో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో గుడి పూజారి శ్రీనివాస్ చారి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు బొర్రా ప్రసాద్, ఓర్స్ వీరభద్రం, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమూర్తి రామకృష్ణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా, ఎస్సీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య,గాంధీనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు వంగూరి రమేష్,చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కే అబ్దుల్ మజీద్, మల్లెల వెంకటేశ్వర్లు,కందుల సిద్ధారెడ్డి,బండి సైదేశ్వరరావు, లగడపాటి జోగారావు, ఇట్ట శ్రీను,గుడి క్లర్క్ నాగరాజు కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఈ కమిటీని నియమించ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ,రాష్ట్ర దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ కి పాలక వర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలన్నీ సుందరవదనం..

**నేరడలో సీసీ రోడ్ల శంకుస్థాపనలో అంబటి**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలో పల్లెలన్నీ సీసీ రోడ్లతో తీర్చిదిద్ది సుందరవదనంగా తయారవు తున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరావు తెలిపారు. సోమవారం మండల పరిధిలో నేరడ గ్రామంలో పార్టీ గ్రామ అధ్యక్షులు మంకెన నాగేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే గ్రామాలన్నీ సిసి రోడ్లతో కళకళలాడిపోతున్నాయన్నారు. పల్లెల్లో ప్రజలు ఎక్కడ కూడా కాలుకు మట్టి అంటకుండా పల్లెటూరు వాతావరణం నుంచి పట్టణం వాతావరణం వరకు ఎదిగినట్టు పల్లెలు కనిపిస్తున్నాయని అని అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు బందెల నాగార్జున్, పందెలపల్లి ఎంపిటిసి ఓర్సు వీరభద్రం, మండల నాయకులు వంగూరి రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వనం చిన్నప్ప, గ్రామ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెరిక నాగేశ్వరరావు, ఆలస్యం వెంకయ్య, షేక్ అఫ్జల్ సాహెబ్, నున్న నాగయ్య, కందిమల్ల పానకాలు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బసవన్న పూజాలో పాల్గొన్న తిరుపతి కిషోర్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మైలవరం ఎమ్మెల్యే వసంత స్వగృహంలో మాజీమంత్రి వసంత నాగేశ్వరరావు సమక్షంలో భోగి పండుగ సందర్భంగా బసవన్న పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పరచగాని తిరుపతి కిషోర్.



## తూర్పు గూడెంలో రాజిరెడ్డి చారిటబుల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**బహుమతులు ప్రధానోత్సవం చేసిన దాయం ఝాన్సీ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామంలో సంక్రాంతి పండుగలు పురస్కరించుకొని దాయం రాజిరెడ్డి చారిటబుల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి గుండ గాని జమున, ద్వితీయ బహుమతి గోరోజు సరిత లు గెలుచుకున్నారు. కాన్సిలేషన్ బహుమతులు అందుకున్నవారు గుడిగంటి స్వప్న, లింగంపల్లి మంజుల, గుండ గాని పుష్పలత, లింగంపల్లి అమ్ములు, వీరికి దాయం ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ ముగ్గుల పోటీల్లో వందలాదిమంది తూర్పు గూడెం ఆడబిడ్డలు ఉత్సాహంగా పాల్గొన్న వారికి గాయం రాజిరెడ్డి చారిటబుల్ నుండి భోగి, సంక్రాంతి, కనుమ, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండ గాని శ్రీనివాస్, చిట్యాల రాఘవరెడ్డి, చిట్యాల దిలీప్ రెడ్డి, తొట్ల శ్రీనివాస్ గౌడ్, గుడిగంటి వెంకన్న, గుండ గాని అమరేందర్, ఆకుల హనుమంతు, ఏర సాని లింగయ్య, తుమ్మ పాపయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండిస్తున్నాం

**తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



హుజూరాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులు పాడి కౌశికరెడ్డి అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం.. హైదరాబాద్ లో ఒక టీవీ ఛానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చి వస్తుండగా అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేసి కరీంనగర్ కు తరలించడం హేయమైన చెర్య.. ప్రశ్నించే గొంతుకలైన బి ఆర్ ఎస్ నాయకుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విరుద్ధం గా కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నాం. కౌశిక్ రెడ్డి పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి బే షరతుగా విడుదల చేయాలని కోరుతున్నాం..ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్ పాల్గొన్నారు.

## నియోజక వర్గ ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



ఈ మకర సంక్రాంతి నా నియోజక వర్గ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపుతూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు తుం గతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో సిఎం.రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు పాడి పంటలతో పాటు ప్రభుత్వ పథకాలు, పండుగల న్నింటినీ ఆనందంగా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందుకు ప్రజ లంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సావాల మధ్య ఈ పండగలను జరుపు కో వాలనీ కోరారు.ప్రధానంగా ఈ పండగ సందర్భంగా పతంగులు ఎగురవేసే ప్రతి ఒకరు పలు జాగ్రత్తలు, నిబంధనలు పాటించాలని సూచించారు.

## అయ్యప్ప నిత్య అన్నదానానికి కిష్టాపూర్ వాసి విరాళం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కొనసాగే నిత్య అన్నదానం ట్రస్టుకు బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన మోగుతెపేట విజయ్ స్వామి, వారి కుటుంబ సభ్యులు రూ. 25,116 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదానం కొనసాగుతుందని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయడం ఎంతో హర్ష నియమన్నారు. కిష్టాపూర్ గ్రామానికి చెందిన మోగుతేపేట విజయ్,శ్రీనివాస్ స్వామి, వారి కుటుంబ సభ్యులపై స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. అనంతరం సోమవారం జరిగిన నిత్యాన్న దాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో దాతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శంకర్ గురుస్వామి, గురు వినయ్, అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణానే రోడ్డు ప్రమాదాలకు కారణం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పొతంగల్ మంజీరా తో పాటు సుంకినీ కారేగాం, కొడిచర్ల గ్రామం తో పాటు ఇతర మంజీరా సరిహద్దు ప్రాంతంలో నుంచి ప్రతిరోజూ పగలు రాత్రి అని తేడా లేకుండా ఇష్టానుసారంగా అతివేగంతో అధిక లోడుతో ఇసుక ట్రాక్టర్లు టిప్పర్లు లారీల ద్వారా ఆటోల ద్వారా తరలించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోడ్లు ధ్వంసం అవుతున్నాయి ప్రజలకు కునుకు లేకుండా పోతుంది, వ్యవసాయ పనులు వాడవలసిన వాహనాలు, నిబంధనకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్నారు అతివేగంతో అర్హత లేని డ్రైవర్లు ఇసుకను, అక్రమంగా ప్రతిరోజు తరలిస్తుంటే సంబంధిత శాఖ అధికారులు చూసి చూడ నట్టు ఉంటున్నారని మామూళ్ల మత్తులో మునుగుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఎన్నిసార్లు ఫిర్యాదులు ఇచ్చినా పై అధికారులకు చెప్పిన ఇసుక మాఫియా పై కన్నెత్తి చూసేవారు కరువయ్యారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక ట్రాక్టర్లు ఢీకొనడంతోనే ఓ కుటుంబం ప్రమాదాల కు గురికాగా కుటుంబంలో పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తి మృతి చెందడం ఆ కుటుంబం రోడ్డు పాలు కావటం, ఇది అధికారులు పాలకుల నిర్లక్ష్యం వారి స్వార్థం, స్వలంబన, కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇసుక మాఫియా పై ఇసుక అక్రమ రవాణా పై సంబంధిత శాఖ అధికారులు అనగా రెవిన్యూ శాఖ పోలీసు శాఖ మైనింగ్ శాఖ ఆర్టీవో శాఖ పొల్యూషన్ శాఖ, ఇతర శాఖల వారు దృష్టి పెట్టకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు జరిగి ఎంతోమంది రోడ్డు ప్రమాదాల గురై, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాలను ఆపాలని ప్రజలు కోరుతున్నారు లేకపోతే ఇంకా అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు తెలుపుతున్నారు.

## బీసీ బంధువులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ఇన్చార్జ్ అధ్యక్షుడు కుమ్మరి యాదగిరి**

టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం



కామారెడ్డి: కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ఇన్చార్జి అధ్యక్షుడు కుమ్మరి యాదగిరి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా, రాష్ట్రంలోని బీసీ బంధువులందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగను ప్రజలు అందరూ కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవాలని కొరరు. పాడిపంటలు మంచిగా పండి రైతులు బాగుపడాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పలు ఆలయాలలో సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామంలో జన్మభూమి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సంక్రాంతి సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసులబాలరాజు . ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. నియో జక వర్గ ప్రజలకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలుతెలిపినపోచారం.ఈ కార్యక్రమంలో బీర్కుర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతునగర్ గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
14-01-2025



## జాతీయ పసుపుబోర్డు ఛైర్మన్‌గా పల్లె గంగారెడ్డి..



హైదరాబాద్: జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్‌గా పల్లె గంగారెడ్డి నియమితులయ్యారు. మూడేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది.

## త్రివేణి సంగమం భక్తజన సంద్రం

(మొదటి పేజీ తరువాయి)..



పాల్గొంటున్నారు. 'నేను బ్రెజిల్‌లో యోగా ఆచరిస్తున్నాను. మోక్షం కోసం ఇక్కడికి వచ్చాను. ఇది ఎంతో ప్రత్యే కం, 144 ఏళ్లలో ఒకసారి వచ్చేది. ఇక్కడ ఉన్నందుకు నేను ఎంతో అదృష్టవంతుడిని. భారత్ ప్రపంచానికి ఆధ్యాత్మిక శిఖరం వంటిది. నాకు మోక్షం కోసం నాలుగు రోజులు ఉన్నాయి (నవ్వులు). నా జీవన లక్ష్యం సనాతన ధర్మం, అది నా జీవితాన్ని మార్చివేసింది, నేను ప్రపంచాన్ని, నా కుటుంబాన్ని చూసే తీరును అది మార్చింది%ట% జై శ్రీరామ్' అని బ్రెజిల్ నుంచి వచ్చిన ఒక భక్తుడు చెప్పారు. 'ఇక్కడ మీ భారతీయులు అందరితో కలసి ఇక్కడ ఉండడం నాకు ఎంతో ప్రత్యేకం. పవిత్ర ప్రదేశంలో ఇక్కడ పవిత్ర నదిలోకి దిగే అవకాశం వచ్చినందుకు ఎంతో కృతజ్ఞురాలిని' అని స్పెయిన్ నుంచి వచ్చిన జూలీ చెప్పారు. యాత్రికులు బృందాలుగా స్నాన ఘట్టాలకు సాగుతుండగా 'జై శ్రీరామ్', 'హర్ హర్ మహాదేవ్', 'జై గంగా మయ్యా' నినాదాలు వినవస్తున్నాయి. ఉత్తర ప్రదేశ్ సిద్ధార్థ నగర్‌కు చెందిన కొందరు మహిళలు జానపద గీతాలు ఆలపించడంలో నిమగ్నమయ్యారు. దక్షిణ కొరియా నుంచి ఒక యూట్యూబర్ల బృందం, జపాన్ నుంచి ఒక బృందం మహా కుంభమేళాకు సంబంధించి వివిధ దృశ్యాలు చిత్రీకరిస్తున్నారు. దేశవ్యాప్తంగా రాష్ట్రాల నుంచి బృందాలు కూడా ప్రయాగ్‌రాజ్‌లో వివిధ ఘాట్‌ల వద్ద కనిపిస్తున్నారు. భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను హిమాచల్ ప్రదేశ్ హమీర్‌పూర్‌కు చెందిన కైలాష్ నారాయణ్ శుక్లా శ్లాఘిస్తూ, 'యాత్రికుల కోసం మంచి ఏర్పాట్లు చేశారు. పవిత్ర స్నానం చేసేందుకు మాకు ఏ సమస్యలూ లేవు' అని చెప్పారు. 'సంస్కృతుల సంగమం ఉన్న చోట విశ్వాసం, సామరస్యాల సంగమం కూడా ఉంటుంది. మహా కుంభమేళా 2025 'భిన్నత్వంలో ఏకత్వం' సందేశాన్ని ఇస్తోంది. మానవాళి సంక్షేమంతో పాటు సనాతన్‌తో సమ్మేళనాన్ని ప్రయాగ్‌రాజ్ చేకూరుస్తోంది' అని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. మహాకుంభ్ నగర్ ప్రపంచంలోనే అత్యంత పెద్ద తాత్కాలిక నగరం, ఇది ఏ సమయంలోనైనా 50 లక్షల మంది నుంచి కోటి మంది వరకు భక్తులకు వసతి కల్పిస్తుంది' అని ఆదిత్యనాథ్ ఇంతకుముందు తెలిపారు.

## హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచ వేదికపై చాటాలి

(మొదటి పేజీ తరువాయి)..



తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణపై చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయపడ్డారు. ఫ్యూచర్‌సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్‌లో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచయం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తుందని దీమా వ్యక్తం చేశారు. తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనులన్నీ తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయని వ్యాఖ్యానించారు. ఆరు రోజుల పర్యటనలో సింగపూర్‌లో స్కిల్ యానివర్సిటీతో ఒప్పందంతో పాటు ఇతర పెట్టుబడులకు సంబంధించి సంప్రదింపులు చేస్తారు. దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్‌కార్డుల మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)..

అర్హత కలిగిన వ్యక్తికి ఒకే ఒక్క అహార భద్రత(రేషన్)కార్డు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆహారభద్రత కార్డుల్లో కుటుంబసభ్యులు చేర్పులు, తొలగింపులు చేసే అవకాశం ఉంటుంది.



## భువనగిరిలో శాంతియుత వాతావరణాన్ని విఘాతం కల్పిస్తే

# పరిణామాలు వేరే విధంగా ఉంటాయి?

- బిఆర్ఎస్ కార్యాలయంలో చొరబడి విధ్వంసం సృష్టించిన వారిని ఎమ్మెల్యే సమర్థించడం అంటే హింసను ప్రోత్సహిస్తున్నట్లే?
- అహింసాయుత మార్గాలలో ఉద్యమాలు నిర్వహించి తెలంగాణ సాధించుకున్నాం
- భువనగిరి ఎమ్మెల్యే రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తే భవిష్యత్తు పరిణామాలు వేరే విధంగా ఉంటుందని జోష్యం..
- మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హెచ్చరిక



టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలో పెద్ద పట్టి సంవత్సరాలుగా శాంతియుత వాతావరణంలో రాజకీయాలకతీతంగా ప్రతి పార్టీ సోదర్భావంతో వ్యవహరిస్తూ శాంతి యుత వాతావరణాలు తమ తమ రాజకీయాలు చేసుకుంటూ పోతున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో శాంతియుత వాతావరణాన్ని విఘాతం కల్పిస్తూ భువనగిరి ఎమ్మెల్యే వ్యవహరిస్తే భవిష్యత్తు పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అప్పటి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాజకీయాలలో విమర్శలు ప్రతి విమర్శలు సహజంగా కొనసాగుతుంటాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రకటనలు జారీ చేయాలి తప్ప పార్టీ కార్యాలయాల్లో దూరి ఫర్నిచర్ ను ధ్వంసం చేసి వారిని కాంగ్రెస్ ఎమ్మెల్యే సమర్థించడం ఎంతవరకు సమంజసమని మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి విస్మయాన్ని ప్రకటించారు. భువనగిరిని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి తమ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా ప్రోత్సహించటం, భవిష్యత్తులో సంభవించబోయే పరిణామాలకు ఆయననే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు. అంతేగాక ఆలేరు నియోజకవర్గం లోని పోలీస్ స్టేషన్ లని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మరినాయని గొంగడి సునీత తెలిపారు. అదేవిధంగా పోలీస్ అధికారులు సివిల్ కేసులలో, భూకబ్జా దంధాలలో తల దురుస్తున్న విషయాలను రాచకొండ సిపి, భువనగిరి డిసిపి దృష్టి సారించాలని మాజీ ఆలేరు ఎమ్మెల్యే కోరారు. కెసిఆర్ తెలంగాణ జాతిపిత టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు దేవాలయాలుగా భావించే కార్యాలయాలపై కాంగ్రెస్ దుండగుల దాడి? నా రాజకీయ స్థాయిని విమర్శించే హక్కు భువనగిరి ఎమ్మెల్యేకు ఎవరిచ్చారని వార్డ్ మెంబర్ గా గెలవని నీవు భువనగిరి ఎమ్మెల్యే కాగలిగి నావని. తెలంగాణ సాధన కోసం ఆస్తుల అమ్ముకున్నాం పోరాటాలు చేసాం నీలాగా డబ్బు సంపాధించుకునేందు వివిధ రాష్ట్రాలు తిరగలేని తెలిపారు. బౌతిక దాడులకు దిగిన వారికి వారించాలె తప్ప ప్రతి దాడులు చేయమని ప్రోత్సహించడమా? శాంతి భద్రతలకు విఘాతం కలి గించకుండా తెలంగాణ ఉద్యమాన్ని నడిపాం. "భవిష్యత్తులో తమరికి కూడా మంచిదికాదని హెచ్చరిస్తున్నాం..

యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి 14 సంవత్సరాల పాటు తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన సారథి తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని, మా పార్టీ కార్యాలయం దేవాలయం లాంటిదని, అటువంటి దేవాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేసి ఫర్నిచర్ టీవీ తదితర సామాగ్రిని తోపాటు కెసిఆర్ చిత్రపటాలను ధ్వంసం చేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేయకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలీసులను భద్రత మధ్య సకల రాజ మర్యాదలు చేయడం ఎంతవరకు సమంజసమని యాదాద్రి భువనగిరి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాను కమ్యూనిస్టు పార్టీలో వివిధ స్థాయిలో పదవులు అనుభవించి 30 సంవత్సరాలుగా సింగల్ విండో చైర్మన్ గా, మార్కెట్ ఫెడ్ చైర్మన్‌గా బిఆర్ఎస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని వివరించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయమని 45 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా ప్రభుత్వానికి కోరడం తప్ప అని కంచర్ల తెలిపారు. 70 సంవత్సరాల వయసులో ఉన్న కేసీర్‌ను చిన్న వయస్కుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసభ్య పదజాలంతో విమర్శించడం ఎంతవరకు న్యాయమని భువనగిరి ఎమ్మెల్యే తేల్చి చెప్పాలని కోరారు. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ అంటే తమకేంతో గౌరవమని, విమర్శలు, ప్రతి విమర్శలు సహేతుకంగా ఉండాలని, హింస మార్గాన్ని ఎంచుకుంటే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే నే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడులు, అరెస్టులు, కేసుల తదనంతరం అధికార, ప్రతిపక్ష రాజకీయ వర్గాల మధ్య ఆరోపణలు ప్రతి ఆరోపణలు చేసుకోవడం సహజ ప్రకీయ అని అన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మీడియా ముందు మాట్లాడిన మాటలు రాజకీయ ప్రకంపనలు లేపాయి. అందులో భాగంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి క్యామ మల్లేష్‌లు మీడియాతో జిల్లా అధ్యక్షుడు రమకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమర్థించుకోవడం ఆశ్చర్యాన్ని కల్పించిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో శాంతి యుతంగా ఉన్నటువంటి ప్రాంతంలో అలజడులు, ప్రతికారాలు, భయాందోళనలు అశాంతికి కారణమవుతాయన్న విషయాన్ని అర్థం చేసుకోకుండా జిల్లా ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. నా స్థాయిగురించి మాట్లాడిన ఆయన డబ్బు సంపాదించుకునేందుక ఇతర రాష్ట్రాలకు వెళ్ళ లేదని విమర్శించారు. ప్రజలకు సేవలు అందిస్తూ గత 40 సంవత్సరాల నుండి రాజకీయాలలో ఉన్నానని, 14 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమంలో పనిచేశానని, 30 సంవత్సరాలు సింగల్ విండో చైర్మన్‌గా, జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర చైర్మన్ గా వివిధ హొదాల్లో ప్రజా జీవితంలోని ఉన్నామని ఆయన వివరించారు. నా స్థాయిగురించి మాట్లాడే హక్కు నీకు ఎవరికీ ఇచ్చారని తెలిపారు.. మా తండ్రి 36 ఎకరాలు భూమి ఇచ్చారని, తెలంగాణ ఉద్యమంలో సింహ భాంగాన్ని అమ్ముకోవడంతో ఇప్పుడు 13 ఎకరాలు భూములు మాత్రమే ఉన్నాయని, తన ఆస్తులు అమ్ముకొని రాజకీయాలు చేస్తున్నామనిన్నారు. వయసులో పెద్దగా ఉన్నప్పటికీ సీఎంను రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదంటున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ ను విమర్శిస్తే ఒకలాగా లేకుంటే మరొక లాగా రాజకీయాలు చేయడం సిగ్గుచేటని దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడి చూపాలని అంతేగాక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తామన్నారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేసినట్లే చేసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిరియానీలు తినిపించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీ దని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ, రాచకొండ భువనగిరి పోలీసులు చేసిన దాడులు తెలంగాణ ఉద్యమంలో కూడా చూడలేదని ఆయన వాపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్,శ్రీనివాస్, మల్లేష్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు రూ.12 వేలు ఆత్మీయ భరోసా ఇవ్వాలి:హరీశ్‌రావు



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

ఉపాధి హామీ కూలీలకు ఆత్మీయ భరోసా పేరుతో మోసం చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి సిద్ధమయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్‌ఎ హరీశ్‌రావు ఆరోపించారు. సంగారెడ్డిలో సోమవారం ఎంఎల్‌ఎ చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో కోటి ఇరవై లక్షల మంది ఉపాధి కూలీలున్నారని, వారంతా మట్టి పని చేస్తున్నారని చెప్పారు. అయితే ఒక సెంటు భూమి ఉన్నా..వారికి ఆత్మీయ భరోసా ఇవ్వబోమంటూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పడం దారుణమన్నారు. దళిత, గిరిజన పేద రైతులను కూడా మోసం చేయాల్సిందేనా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 24.70 లక్షల మందికి ఎకరం కంటే తక్కువ భూమి ఉందని, వారికి ఆత్మీయ భరోసా ఏడాదికి రూ.12 వేలు ఇవ్వకుండా చేసేందుకు నిబంధనలు పెడుతున్నారని మండిపడ్డారు. రక రకాల కారణాలు చెప్పి, పేదల కడుపు కొట్టడం తగునా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు అనేక మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు అన్ని పథకాల అమలులో కోతలు పెడుతున్నారని, హామీలు అమలు చేయడం చేతకాకుంటే, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిఎం ఇచ్చిన చెక్కుకే విలువ లేకుంటే, ఈ ప్రభుత్వానికి, ముఖ్యంగా రేవంత్‌రెడ్డికి ఏమి గౌరవం ఉన్నట్టని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి గత నవంబర్ 30వ తేదీన మహబూబ్‌నగర్‌లో ఇచ్చిన చెక్కు డమ్మీ అనుకోవాలా? లేకుంటే, మోసం చేయడం కాంగ్రెస్‌కు, సిఎంకు అలవాటుగా మారిందని అనుకోవాలా? అని ప్రశ్నించారు. రెండు నెలలు కావస్తున్నా రైతుకు ఇచ్చిన చెక్కు పాస్ కావడం లేదంటే, ఇంతకంటే మోసం ఇంకొకటి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఈ విషయంలో అధికారులది తప్పు అయితే, వారిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే, సిఎం తన చేతగానితనాన్ని అంగీకరించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, రైతు బీమా, తాజాగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ ఈ విధంగా అన్ని విషయాల్లోనూ ఈ ప్రభుత్వం రైతులను వరుసగా మోసగిస్తోందని ఆరోపించారు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సగం పంటలకే బోనస్ ఇచ్చారని గుర్తు చేశారు.

## ' మోడీకి, కేజ్రీవాల్‌కు మధ్య ఎలాంటి తేడా లేదు'

### ఢిల్లీ ఎన్నికల తొలి ర్యాలీలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శంఖారావం మోగించింది. సోమవారం రాహుల్ గాంధీ సీలంపూర్ చేరుకున్నారు. ఇది ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్న స్థానం. రాహుల్ తన తొలి ప్రసంగంలో ద్వేషాన్ని ప్రేమతో ఓడిస్తానని అన్నారు. ఏం జరిగినా, ఈ రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటామని రాహుల్ గాంధీ అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు ఈ రాజ్యాంగాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దేశాన్ని కేవలం 150 మంది ధనవంతులు నడుపుతున్నారని విమర్శించారు. ప్రధాని మోడీకి, అరవింద్ కేజ్రీవాల్ కు మధ్య ఎలాంటి తేడా లేదని ఆయన అన్నారు. ప్రతిరోజూ అంబేద్కర్ రాజ్యాంగంపై మోడీ , బీజేపీ నేతలంతా దాడి చేస్తున్నారని తెలిపారు.నా రాజకీయాల్లో స్పష్టత ఉంది.నేను బతికి ఉన్నంత వరకు, ఏ భారతీయుడిపైనైనా దాడి జరిగితే, అతను ఏ మతం లేదా కులానికి చెందినవాడైనా, నేను అతన్ని రక్షిస్తాను.అని భరోసా ఇచ్చారు.

### కేజ్రీవాల్ టార్గెట్‌గా..

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై విరుచుకుపడ్డారు. ఆయన ఎప్పుడైనా అదానీకి వ్యతిరేకంగా మాట్లాడారా, కానీ నేను స్పష్టంగా మాట్లాడుతున్నాను. ఒక వ్యాపారవేత్త దయపై దేశాన్ని నడుచుకోనివ్వం. కుల గణన గురించి నేను మాట్లాడేటప్పుడు, మోడీ , కేజ్రీవాల్ ఇద్దరి నుంచి ఒక్క మాట కూడా నాకు వినిపించడం లేదన్నారు. కుల గణనకు అనుకూలంగా ఉన్నారా అని కేజ్రీవాల్‌ను అడగాలంటూ కోరారు. దేశంలో సిద్ధాంతాల యుద్ధం జరుగుతోందని, బీజేపీ ప్రజలను ఒకరిపై ఒకరు పోరాడేలా చేయాలని ప్రయత్నిస్తోందని అన్నారు. మనందరికీ అందరూ సమానమే, ప్రేమ ద్వేషాన్ని ఓడిస్తుంది.

